స్టేషన్‌ఘన్‌పూర్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన సీఎం కేసీఆర్. చిత్రంలో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనాచారి, ఎంపీ పసునూరి దయాకర్, బీఆర్ఎస్ జిల్లా, జడ్పీ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి

సీఎం కేసీఆర్ ప్రసంగిస్తున్న వేళ
ఉత్సాహంగా ఈల వేస్తున్న యువకుడు

స్టేషన్‌ఘన్‌పూర్ ప్రజా ఆశీర్వాద సభలో అభ్యర్థి కడియం శ్రీహరితో కలిసి
ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే రాజయ్య, జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

వరాలు కోరిన కడియం

స్టేషన్‌ఘన్‌పూర్ : బీఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గంలో ఏడు ప్రాజెక్టులు పూర్తి చేసి వ్యవసాయానికి పుష్కలంగా సాగునీరు అందిస్తోందని, లింగంపల్లి రిజర్వాయర్ అవసరం లేదని, దేవాదుల ద్వారా కొత్త కాలువల ఏర్పాటుకు నిధులు కేటాయించాలని, డిగ్రీ కళాశాల, ఇంజినీరింగ్ కళాశాల మంజూరు చేయాలని, వంద పడకల వైద్యశాల ఏర్పాటుకు సహకరించాలని కడియం శ్రీహరి కోరారు. దళితులు ముద్రాసులో శిక్షణ పొంది ఉన్నారని, వీరికి ఉపాధి కల్పించేందుకు మండలకేంద్రంలో లెదర్ పార్క్‌ను పునరుద్ధరించాలన్నారు. వ్యవసాయాధారిత పరిశ్రమలు, మహిళలకు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి, చాగల్లు మూడు గ్రామాలను కలిపి మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసి వందల కోట్లు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, ఎంపీ పసునూరి దయాకర్, జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భవనగిరి ఆరోగ్యం, గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు మాదాసు వెంకటేశ్, డా.బొల్లపల్లి కృష్ణ, చేర్యాల వినోద్, మండల అధ్యక్షులు మాచర్ల గణేశ్, ఎం రాజు, జయపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న, రాజేశ్‌నాయక్, రావోలు మధుసూదన్‌రెడ్డి, సీల గట్టయ్య, జడ్పీటీసీలు ఇల్లందుల బేబి శ్రీనివాస్, చాడ సరిత, అజయ్, ఎంపీపీలు కందుల రేఖాగట్టయ్య, చిట్ల జయశ్రీ, కవితారెడ్డి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, మాజీ చైర్మన్ అన్నం ప్రహ్లాదరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సారంగపాణి, మామిడాల లింగారెడ్డి, పెసరు రమేశ్, ఎంపీటీసీలు బూర్ల లతాశంకర్, గుర్రం రాజు, శైలజా అజయ్‌రెడ్డి, గన్ను సర్పంహులు, సమ్మయ్య, కనకం స్వరూపగణేశ్, సర్పంచ్‌లు తాటికొండ సురేశ్, నగరబోయిన మణెమ్మ యాదగిరి, కూడా మాజీ డైరెక్టర్ ఆకుల కుమార్, కొమురవెళ్లి దేవస్థానం మాజీ చైర్మన్ చేపెళ్ల సంపత్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు అక్కనపల్లి బాలరాజు, గట్టు రమేశ్, రైతు బంధు సమితి సభ్యుడు తోట వెంక న్న, మార్కెట్ డైరెక్టర్ దిగుర సరిత, కడియం సేన నాయకులు ఎల్కకంటి నాగరాజు, ఇల్లందుల విజయ్, హఫీజ్, సంపత్‌రాజ్, జీడి ప్రసాద్, వెంకటేశ్ నాయక్, తెల్లాకుల రామకృష్ణ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు బొట్టు పెడుతున్న కడియం కూతుళ్లు కావ్య, దివ్య, రమ్య

స్టేషన్‌ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీ చేస్తం

- ఆటో కార్మికులను ఆదుకుంటం
- ఫిట్‌నెస్, పర్మిట్ ట్యాక్స్ జీరో చేస్తం
- కడియంను గెలిపిస్తే అడిగినవన్నీ ఇచ్చే బాధ్యత నాది
- శ్రీహరి చరిత్ర చాలా పెద్దది
- ఆయన వస్తే ఘనపురం బ్రహ్మాండంగా అభివృద్ధి అయితది
- శ్రీహరికి టికెటిచ్చినా డాక్టర్ రాజయ్యను చిన్నచూపు చూడం
- ఆయన మంచి పదవిలో, ప్రజాసేవలో ఉంటడు
- స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్

బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే అప్‌గ్రేడ్

స్టేషన్‌ఘన్‌పూర్ సభకు భారీగా తరలివచ్చిన జనం. అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

ఘనపురంలో లక్షా10 వేల ఎకరాలకు సాగునీరు..

'స్టేషన్‌ఘన్‌పూర్ ప్రాంతంలో ఒకప్పుడు చాలా భయంకరమైన పరిస్థితి ఉండేది, అది యాది చేసుకుంటేనే భయమేడే పరిస్థితి.. కండ్లకు నీళ్లచ్చే పరిస్థితి ఉండే.. తెలంగాణ ఉద్యమం జరిగేటప్పుడు అన్ని జిల్లాలు, మండలాలు నలుచెరుగులా, మూలమూలల తిరిగిన. అది మీకు తెలుసు. ఎనిమిదేండ్లు కండ్లకు నీళ్ల తీసుకొని స్టేజీల మీదనే ఏడ్సిన.. అట్లాంటి ప్రదేశాల్లో మీ ప్రాంతం కూడా ఒకటి' అని కేసీఆర్ గుర్తుచేశారు. 'పల్లా రాజేశ్వర్‌రెడ్డి గడ్డమీదున్న వేలేరుకు నీళ్లు రావాలని నాకో కొట్లా డిండు..కడియం కూడా స్టేషన్‌ఘన్‌పూర్ సాగునీటి కోసం నాతో చెబుతుండే, అందుకే ఈప్రాంతంలో లక్షా 10వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది. బోర్ల బాధ, కరెంటు గోస తప్పి మంచిగ పంటలు పండించుకుంటూ ఇప్పుడు తెలివికి వచ్చినం' అని గుర్తుచేశారు. మిషన్ కాకతీయ కింద చెరువులు బాగు చేసుకున్నం.. వాగులు, వంకలు, నదులపై చెక్ డ్యాంలు కట్టుకోవడం వల్ల ఎక్కడి నీళ్ల అక్కన్నే ఆగి భూగర్భజలాలు బాగా పెరిగినయి. దేవాదుల ద్వారా వచ్చే నీటికి తీరువా లేదు.. దేశంలో ఎక్కడైనా ప్రాజెక్టుల కింద నీళ్లిస్తే ముక్కుపిండి పన్ను వసూలు చేస్తరు, కానీ తెలంగాణలో రైతులపై పైసా భారం పడని స్థలేం' అని చెప్పారు. నీళ్ల వచ్చిన తర్వాత పాత వరంగల్ జిల్లాలో అత్యధికంగా వడ్లు పండించే జిల్లా జనగామ అయిందన్నారు.

కేసీఆర్ రాక కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్న జనం

స్టేషన్.. ఘనహోరు

- దండులా కదిలివచ్చిన జనం.. మార్మోగిన 'గులాబీల జెండలే రామక' పాట
- ఆకట్టుకున్న కళాబృందాల ఆటపాటలు
- అంచనాకు మించి స్టేషన్‌ఘన్‌పూర్ ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్

పాట పాడుతున్న మిట్టపల్లి సురేందర్

జనగామ, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ) : స్టేషన్‌ఘన్‌పూర్ శివారు మీదికొండ క్రాస్‌రోడ్డులోని శివారెడ్డిపల్లిలో సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ జనజాతరను తలపించింది. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, రెపరెపలాడుతున్న జెండాలతో వరంగల్-హైదరాబాద్ హైవే గులాబీ వనమైంది. సభ మధ్యాహ్నం 2గంటలకు ఉండగా 11గంటలకే సభా ప్రాంగణం పూర్తిగా నిండిపోయింది. సభాస్థలిలో ఎంతమంది ఉన్నారో.. బయట అంతకు రెట్టింపు కనిపించారు. కులవృత్తుల వేషధారణలు, ఒగ్గుడోలు విన్యాసాలు, చిందు యక్షగాన కళారూపాలు, గిరిజన లంబాడీ మహిళల నృత్యాలు, గొల్లకుర్మల డిల్లెం బల్లెం.. ఇలా సబ్బండ వర్గాల ప్రజలు సమూహాలుగా బయల్దేరి నృత్యాలు చేస్తూ సభా ప్రాంగణానికి చేరుకున్నారు. మహిళలు, యువకులు వాటర్ ప్యాకెట్లు పైకి జల్లుతూ నృత్యం చేశారు. హెలికాప్టర్ దేఖకొగానే చుట్టూ ఉన్న ప్రాంతంలో నిలబడిన మహిళలు, పిల్లలు, వృద్ధులు కేసీఆర్‌కు అభివాదం చేశారు. 'కేసీఆర్.. కేసీఆర్.. హ్యాట్రిక్ సీఎం కేసీఆర్' అంటూ కేరింతలు కొడుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేదికపై కళాకారులు తమ ఆటాపాటలతో సభికులను హోరెత్తించారు. 'గులాబీ జెండలే రామక్క.. గుర్తుల గుర్తుంచుకో రామక్క' పాటలతో జనమంతా ఉత్సాహంతో ఊగిపోయారు. అలాగే కేసీఆర్ ప్రసంగం వినేందుకు జనం పోటెత్తారు. 'ఓటు అనేది ప్రజల తలరాతను, తెలంగాణ భవిష్యత్‌ను ప్రభావితం చేస్తుందని, ఆలోచించి ఓటు వేయాలని సీఎం కేసీఆర్ చెప్పినప్పుడు ప్రజలు శ్రద్ధగా విన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ బహిరంగ సభ ఊహించిన దానికంటే సూపర్ డూపర్ సక్సెస్ కావడంతో అటు నాయకులు, ఇటు కార్యకర్తల్లో నరాల జోష్ నింపింది. వరాల జల్లు కురిపిస్తారని, కొత్తగా అభివృద్ధి ఫలాలు ప్రకటిస్తారని ఎప్పటినుంచో గంపెడాశతో ఎదురుచూసిన ప్రాంత ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాలకు శుభవార్తలు చెప్పడంతో ప్రజలు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు.

సీఎం కేసీఆర్ ప్రసంగిస్తున్న వేళ ఉత్సాహంగా జైకొడుతున్న శ్రేణులు, ప్రజలు

ఎన్ని జన్మలెత్తినా మీ రుణం తీర్చుకోలేను

స్టేషన్ ఘన్‌పూర్ : 'రాజకీయ జన్మనిచ్చిన ఈ నియోజకవర్గ ప్రజలు గత 30ఏండ్లుగా నన్ను ఆశీర్వదిస్తూ ఉమ్మడి రాష్ట్రంలోనే నా కంటూ ఓ గుర్తింపునిచ్చారు. ఎన్ని జన్మలెత్తినా, ఎంత అభివృద్ధి చేసినా ఈ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేను. ప్రజలు నాకు రాజకీయ జన్మనిస్తే నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాల ఆమలుకు నా పరిధిలో చేతనైన కృషి చేశా. నిజాయితీగా పనిచేశా. ఏ ఒక్కరినీ నేను మోసం చేయలేదు. రోజూ ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్నా. ముఖ్యమంత్రి కేసీఆర్ నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించారు. ఇందుకు సీఎం కేసీఆర్‌కు తలవంచి నమస్కరిస్తున్నా. కేసీఆర్ ఆశీర్వదించారు, నియోజకవర్గ ప్రజలు కూడా ఆశీర్వదించి ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పాటుపడుతా. తెలంగాణలో ఏ పార్టీ చేయని విధంగా అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. కచ్చితంగా మూడోసారి కేసీఆరే సీఎం అవుతారు' అని బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి చెప్పారు.